# మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**బూర్గంపహాడ్, అక్టోబర్ 23, (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండలంలోని మోరంపల్లి బంజర గ్రామంలో సమీకృత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల ఆర్థికాభివృద్ధి దిశగా వ్యవసాయ ఆధారిత అనుబంధ రంగాలను సమీకరించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రైతులు కూరగాయల సాగుతో

మిగతా 2 లో...







జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 24 | అక్టోబర్ | 2025 ♦ పేజీలు : 4


# పోలీస్ చైతన్యంకు ప్రజాజ్యోతి చేయూత

2 లో..

**మానవ చైతన్యానికి ప్రజా జ్యోతి తోడుంది..**
**సమాజ మేలుకోసం.. పోలీస్ – మీడియా భాగస్వామ్యం**

సమాజాన్ని మత్తు వ్యసనాల చెర నుండి విముక్తం చేయాలనే లక్ష్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించిన 'చైతన్యం' కార్యక్రమం ఇప్పుడు ప్రజా భాగస్వామ్య ఉద్యమంగా రూపుదిద్దుకుంటోంది. డ్రగ్స్ వ్యసనాలపై యుద్ధం ఒక్క పోలీస్ శాఖ పని కాదని, ప్రతి కుటుంబం, ప్రతి విద్యార్థి, ప్రతి తల్లిదండ్రి దీనిలో భాగమవ్వాలని పిలుపునిస్తూ ఈ యాత్ర జిల్లా వ్యాప్తంగా రూపుదిద్దుకుంది. ఈ యాత్రకు ప్రజా జ్యోతి పత్రిక కూడా సహయాత్రికుడిగా ముందుకు వస్తోంది. సామాజిక బాధ్యతను మాధ్యమం తన భుజాలపై మోస్తేనే మార్పు సాధ్యమని నమ్మే ప్రజా జ్యోతి, జిల్లా పోలీస్ వ్యవస్థ రూపొందించిన ఈ కార్యక్రమంలో ప్రజా అవగాహన వేదికగా, ప్రజల చైతన్య మాధ్యమంగా పని చేయనుంది. అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు 30 రోజుల పాటు సాగే ఈ అవగాహన యాత్రకు ఇప్పటికే పది రోజులు పూర్తయ్యాయి. మిగిలిన ఇరవై రోజుల్లో.. మత్తు వ్యసనాలపై వివిధ కోణాల్లో, కుటుంబం, విద్య, ఆరోగ్యం, చట్టం, సామాజిక మార్పు వంటి అంశాలతో ప్రజా జ్యోతి ప్రత్యేక సిరీస్ ను పాఠకుల ముందుకు తెస్తోంది.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (మాలోత్ అశోక్) / ప్రజాజ్యోతి**



# అరుదైన ఖనిజాల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సంసిద్ధం

- **ఎన్.ఎఫ్.టి.డి.సి సంస్థ సాంకేతిక సహకారంతో ప్రయోగాత్మకంగా ప్లాంటు ఏర్పాటు**
- **త్వరలోనే పైలట్ ప్లాంటు నిర్మాణం: సీఎండీ ఎన్. బలరామ్**

**కొత్తగూడెం సింగరేణి, ప్రజా జ్యోతి, అక్టోబర్ 23:** సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కీలక ఖనిజ రంగంలో కూడా ప్రవేశించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ దిశగా మరో ముందడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి ప్రాంతంలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ గుర్తించి ఉత్పత్తి చేయడానికి ఒక ప్రయోగాత్మక ప్లాంటు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ సింగరేణి భవన్ లో

మిగతా 2 లో...

# రుసుములు వసూలు... సౌకర్యాలు శూన్యం...

- **పార్కింగ్ షెడ్లు లేని దుస్థితి- వర్షం,గబ్బిలాలతో కష్టలు.**
- **ఆర్టీసీ అధికారులు స్పందించాలని వాహనదారుల విజ్ఞప్తి.**





**పాల్వంచ (రూరల్), అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** పాల్వంచ ఆర్టీసీ బస్టాండ్ లో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వర్షం పడితే వాహనాలు తడిసి ముద్దవుతుండగా, చెట్లపై గూళ్లు కట్టుకొన్న,గబ్బిలాల మూత్రవిసర్జనతో పార్కింగ్ ప్రాంతం అసహ్యకరంగా మారింది. రోజూ సగటున 50 పైగా వాహనాలు ఈ పార్కింగ్ ను వినియోగిస్తున్నప్పటికీ, సరిపడ షెడ్లు లేకపోవడం వాహన దారులకు కష్టంగా మారింది. "వర్షంలో తడవడం,గబ్బిలాల మూత్రం వాహనాలపై పడడం – ఇంత ఇబ్బందులు అంటూ వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస రేటు పట్టిక సూచిక లేకపోయినా పార్కింగ్ నిర్వాహకులు మాత్రం 0–8 గంటలకు ₹20,8–16 గంటలకు ₹30,24 గంటలకు ₹40 చొప్పున రుసుములు వసూలు చేస్తున్నారు.కానీ రుసుము పట్టిక ప్రదర్శించకపోవడం,షెడ్డు సౌకర్యం కల్పించకపోవడం ప్రజల ఆగ్రహానికి దారితీసింది. "పైన పరదాలు,కింద బురద – ఇదే పరిస్థితి గత కొద్దీ సంవత్సరాలుగా కొనసాగుతోంది" అని కొంతమంది వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు.ద్విచక్ర వాహనదారులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం విశేషం.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐదు బస్టాండ్ పార్కింగ్ షెడ్లను ఒకరికి అప్పగించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.వాహనదారులు ఆర్టీసీ యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేస్తూ,పార్కింగ్ స్థలంలో సరిపడ షెడ్లు ఏర్పాటు చేయడంతో పాటు శుభ్రత చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. "సొమ్ములు వసూలు చేయడమే కాకుండా, కనీస సౌకర్యాలు కల్పించాలి" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్


(మొదటి పేజీ తరువాయి...)

పాటు బంతిపువ్వులు, కొర్రమీను చేపల పెంపకం,కౌజు పిట్టల పెంపకం,మేకల పెంపకం వంటి పలు రంగాలను ఒకే ఆవరణలో నిర్వహించడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు.మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణం సమీకృత వ్యవసాయం యొక్క ప్రాతినిధ్య మోడల్ గా నిలుస్తుందని, ఈ ప్రాజెక్ట్ ను ప్రతి మండలంలో అమలు చేయాలన్న లక్ష్యంతో మోరంపల్లి బంజర గ్రామంలో ప్రారంభించినట్లు కలెక్టర్ వివరించారు. నిర్ణీత ప్రణాళిక ప్రకారం ప్రతి షెడ్ లో చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం వంటి రంగాలను సమన్వయంగా అభివృద్ధి చేయడంతో పాటు షెడ్డు పరిసరాల్లో కూరగాయలు, పూలు సాగు చేసి రైతులు మరింత లాభదాయకమైన ఆదాయాన్ని పొందగలరని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా పలుగు చేతపట్టి షెడ్ నిర్మాణానికి గుంతను తవ్వి పనులను ప్రారంభించారు. అనంతరం మోడల్ ఫామ్ లో ఇప్పటికే సాగులో ఉన్న కూరగాయలు, బంతిపువ్వుల పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. సమీకృత వ్యవసాయ పద్ధతులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తాయని, ముఖ్యంగా యువ రైతులు ఈ పద్ధతులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని అన్ని మండలాల్లో ఇలాంటి మోడల్ ఫామ్ షెడ్ లను ఏర్పాటు చేయడం ద్వారా రైతులు వీటి గురించి అవగాహన పొంది, తమ గ్రామాల్లో కూడా ఈ విధానాలను అమలు చేయడం ద్వారా ఆదాయ వనరులను విస్తరించగలరని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం అవసరమైన అవగాహన కార్యక్రమాలు,శిక్షణ శిబిరాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డీ.ఏ ఈసీ రాజు, ఏపీఓ వెంకయ్య, ఉపాధి హామీ పథకం ఏపీఓ విజయలక్ష్మి, ఐకెపి ఏపీఎం హేమంతి,పంచాయతీ సెక్రటరీ భవాని,టెక్నికల్ అసిస్టెంట్ స్వాతి, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం సిబ్బందితో అనుచితంగా వ్యవహరించిన వ్యక్తి

- **ఈవో దృష్టికి తీసుకెళ్లిన ఎస్పీఎఫ్ సిబ్బంది**

**భద్రాచలం, అక్టోబరు 23, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో గురువారం ఓ వ్యక్తి దేవస్థానంకు చెందిన కొందరు సిబ్బందితో అనుచితంగా మాట్లాడి హడావుడి చేసినట్లు తెలిసింది. కొంత మంది భక్తులను మధ్యాహ్నం ఆలయం మూసే సమయంలో తీసుకురాగా అక్కడ విధుల్లో ఉన్న వారు తొందరగా వెళ్లాలని కోరగా మమ్మల్నే అంటావా అంటూ వాగ్వివాదంకు దిగినట్లు వినికిడి. ఈ వ్యక్తి గతంలో దేవస్థానంలో కీలకంగా వ్యవహరించగా ప్రస్తుతం సైతం ఇటీవల కాలంలో ఆలయంలో హడావుడి చేస్తూ కనిపిస్తుండటంతో విధుల్లో ఉన్న ఇరువురు ఎస్పీఎఫ్ సిబ్బంది దేవస్థానం ఈవో దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో ఈవో ఈ విషయంపై వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్లు సమాచారం.




# పోలీస్ చైతన్యంకు ప్రజాజ్యోతి చేయూత

**మానవ చైతన్యానికి ప్రజా జ్యోతి తోడుంది.. సమాజ మేలుకోసం.. పోలీస్ – మీడియా భాగస్వామ్యం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (మాలోత్ అశోక్) / ప్రజాజ్యోతి**

సమాజాన్ని మత్తు వ్యసనాల చెర నుండి విముక్తం చేయాలనే లక్ష్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించిన 'చైతన్యం' కార్యక్రమం ఇప్పుడు ప్రజా భాగస్వామ్య ఉద్యమంగా రూపుదిద్దుకుంటోంది. డ్రగ్స్ వ్యసనాలపై యుద్ధం ఒక్క పోలీస్ శాఖ పని కాదని, ప్రతి కుటుంబం, ప్రతి విద్యార్థి, ప్రతి తల్లిదండ్రి దీనిలో భాగమవ్వాలని పిలుపునిస్తూ ఈ యాత్ర జిల్లా వ్యాప్తంగా రూపుదిద్దుకుంది. ఈ యాత్రకు ప్రజా జ్యోతి పత్రిక కూడా సహయాత్రికుడిగా ముందుకు వస్తోంది. సామాజిక బాధ్యతను మాధ్యమం తన భుజాలపై మోస్తేనే మార్పు సాధ్యమని నమ్మే ప్రజా జ్యోతి, జిల్లా పోలీస్ వ్యవస్థ రూపొందించిన ఈ కార్యక్రమంలో ప్రజా అవగాహన వేదికగా, ప్రజల చైతన్య మాధ్యమంగా పని చేయనుంది. అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు 30 రోజుల పాటు సాగే ఈ అవగాహన యాత్రకు ఇప్పటికే పది రోజులు పూర్తయ్యాయి. మిగిలిన ఇరవై రోజుల్లో.. మత్తు వ్యసనాలపై వివిధ కోణాల్లో, కుటుంబం, విద్య, ఆరోగ్యం, చట్టం, సామాజిక మార్పు వంటి అంశాలతో ప్రజా జ్యోతి ప్రత్యేక సిరీస్ ను పాఠకుల ముందుకు తెస్తోంది.

- **ప్రజా జ్యోతి 'చైతన్యం' స్పెషల్ సిరీస్: 20 రోజులు – 20 చైతన్యాలు**

ఈ సిరీస్ లో ప్రతి రోజు ఒక్కో కొత్త థీమ్ పై ఒక ప్రత్యక్ష కథనం, మత్తు బారిన పడి మేల్కొన్న ఒక వ్యక్తి అనుభవం, ఒక సామాజిక ప్రతిబింబం రూపంలో మత్తు వ్యసనాల విపత్తును, దాని నుండి విముక్తి దిశగా సాగుతున్న పయనాన్ని ప్రతిబింబిస్తాం. జిల్లా పోలీస్ బాస్ శ్రీకారం చుట్టిన 'చైతన్యం' అనే కార్యక్రమం కేవలం ఒక సాధారణ క్యాంపెయిన్ గా కాకుండా, ఇది ఒక మానసిక మేల్కొలుపు అంశమని తెలపడమే మా లక్ష్యంగా ముందుకు సాగుతాం. ప్రజాజ్యోతి ప్రతిరోజూ పాఠకుడిని ఆలోచింపజేసే, స్ఫూర్తినిచ్చే కథనాల ద్వారా జిల్లా ఎస్పి రోహిత్ రాజు "డ్రగ్ ఫ్రీ డిస్ట్రిక్ట్" అనే కలను నిజం చేసేందుకు కృషి చేయనుంది.

**ఇదే మా చైతన్యం ప్రణాళిక —— పాఠకులతో కలిసి**

**1 :** చైతన్యం యాత్ర ఆరంభం – యువతకు నూతన దారి
**2 :** పిల్లల నుండి పాఠశాల దాకా – అవగాహన స్ఫూర్తి
**3 :** మత్తు నుంచి బయటపడ్డ యువకుడి కథ
**4 :** తల్లిదండ్రుల బాధ, భవిష్యత్తుపై ఆశ
**5 :** పాన్ షాపు (డబ్బాకొట్టు) లలో దాగి ఉన్న ప్రమాదం
**6 :** క్రీడలతో కొత్త జీవితం
**7 :** గ్రామస్థాయి చైతన్యం – ప్రజా ప్రతిజ్ఞ
**8 :** చైతన్యం సెల్ సేవలు (సిసిఎస్)
**9 :** బాధ్యతాయుత వ్యాపారవేత్తలు (దారి మళ్ళిన అక్రమ వ్యాపారుడు)
**10 :** పిల్లల భద్రత – కుటుంబ దిశ
**11 :** కళల ద్వారా సందేశం
**12 :** పోలీస్ ఫ్రంట్ లైన్ కథనం
**13 :** ఉద్యోగం, నచ్చిన పని – మత్తుకు ప్రత్యామ్నాయం
**14 :** ఆరోగ్యం – మనసు సమతుల్యత
**15 :** సోషల్ మీడియా ప్రభావం
**16 :** తిరిగి జీవితం – రికవరి కథ
**17 :** ప్రభుత్వ విధానాలు
**18 :** సరఫరా శృంఖల విరమణ
**19 :** విజయ కథలు – చైతన్య గ్రామం
**20 :** చైతన్యం రిపోర్ట్ – మార్పు ప్రారంభం

ప్రతి కథనం మన జీవితాల్లోని మత్తు అనే మృగాన్ని అర్థం చేసుకోవడమే కాకుండా, దాని నుండి బయటపడే మార్గాన్ని చూపిస్తుంది అని మేము నమ్ముతున్నాం. పాఠకుడిని కదిలించే వాస్తవాలు, కొన్ని కల్పితాలు, హృదయాన్ని తాకే సంఘటనలు, మార్పు వైపు నడిపే మాటలతో 'ప్రజాజ్యోతి – చైతన్యం' సిరీస్ సాగుతుంది. మత్తు వ్యసనాలు ఒకరి సమస్య కాదు —— మన సమాజం యొక్క సవాలు. ప్రతి పాఠకుడి చైతన్యం ఈ యాత్రలో భాగమైతే, జిల్లా పోలీసులు కోరుకునే మార్పు తప్పనిసరి అవుతుందని ప్రజాజ్యోతి బలంగా విశ్వసిస్తోంది.

# అరుదైన ఖనిజాల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సంసిద్ధం

(మొదటి పేజీ తరువాయి...)

గురువారం కేంద్ర ప్రభుత్వ అధికారిక పరిశోధన సంస్థ ఎన్.ఎఫ్.టి.డి.సి (నాన్ ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్ మెంట్ సెంటర్) తో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ ఛైర్మన్ , ఎండీ ఎన్. బలరామ్, ఎన్.ఎఫ్.టి.డి.సి నుంచి ఎన్ఎఫ్టిడీసీ డైరెక్టర్ బాలసుబ్రమణియన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ వివరాలను సీ అండ్ ఎండీ ఎన్. బలరామ్ వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాను సారం సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలను మరింత వేగవంతం చేస్తుందని, దీనిలో భాగంగా సింగరేణి ప్రాంతంలో లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని తెలుసుకోవడానికి, లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను ఉత్పత్తి చేయడానికి ప్రయోగాత్మకంగా ఒక ప్లాంట్ ను కొత్తగూడెం ప్రాంతంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన సాంకేతిక సహాయాన్ని ఎన్.ఎఫ్.టి.డి.సి సంస్థ నుంచి తీసుకుంటున్నామన్నారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్ లో సింగరేణి ఓవర్ బర్డెన్ మట్టిలో లభించే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ తో పాటు, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై యాష్‌లోను, ఇతర వేస్ట్ మెటీరియల్స్ లోను లభ్యమయ్యే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను గుర్తిస్తామని, ప్రయోగాత్మకంగా వీటిని ఉత్పత్తి చేయడం కూడా జరుగుతుందన్నారు. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ లభ్యతా శాతం, ఉత్పత్తికి గల అవకాశాలు, వ్యాపార కోణంలో లాభదాయకత తదితర విషయాలను దృష్టిలో పెట్టుకొని తదుపరి పెద్ద ఎత్తున ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ఎన్.ఎఫ్.టి.డి.సి ఉన్నతాధికారులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో తాము ఇప్పటికే పరిశోధనలు ప్రారంభించామని, కొన్ని కీలక ఖనిజాలు ఓవర్ బర్డెన్ మట్టిలోనూ, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై యాష్‌లోను ఉన్నట్లు గుర్తించామని, కొత్తగా స్థాపించనున్న పైలట్ ప్లాంటు ద్వారా మరింత సమగ్రమైన సమాచారం లభించనుందన్నారు. సింగరేణి సంస్థతో కలిసి పనిచేయడం తమకెంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్రక్రమంలో సింగరేణి డైరెక్టర్ (పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, జీఎం (బిజినెస్ డెవలప్మెంట్) శ్రీ రాందాస్, జీఎం (ఎక్స్ ప్లోరేషన్) శ్రీనివాసరావు, ఎన్.ఎఫ్.టి.డి.సి డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకేశ్వర్ రావు పాల్గొన్నారు.



## చేతికి అందిన పంట చెయ్యి జారేనా.

- రైతు కష్టం 'క' నీటి పాలు.
- ఆరు తాయంటే ఆగమాయే.
- వర్ష బీభత్సం పంట నష్టం.




**గుండాల. ప్రజా జ్యోతి. 23.** ఆరుగాలు కష్టించి పండించిన పంట చేతికందే సమయంలో చేజారి పోతుంది రైతులు శ్రమించి ఆరుగాలం కాపాడిన పంట వర్ష బీభత్సంతో తీవ్ర నష్టం వాటిల్లుతుంది పిత్తు విత్తన నాటి నుంచి కంటికి రెప్పలా కాపాడుకున్న పంట నోటికాడికి వచ్చిందని అనుకుంటున్నా సమయంలో ఆగమైపోతుంది మండలంలో సగ భూభాగం పైగా మొక్కజొన్న విత్తగా బిత్తిన ప్రతి మొక్క రైతుకు చేతికి అందే సమయంలో వర్షం కారణంగా తడిసి ముద్దయిపోతుంది మొక్కజొన్న అక్కడక్కడ కోసి ఆరబోసిన గింజలు వర్షం కారణంగా తడిసి ముద్దయ్యాయి కోయని పంట గత మూడు రోజుల వర్షం కారణంగా నేలపాలు అవుతుంది మొక్కజొన్న పూర్తిగా పండి రైతుకు నాలుగు పైసలు చేతికందు తాయని అనుకుని లోపే వరుని కారణంగా నీటి పాలైనాయి అక్కడక్కడ కొంత మేర మంచిగా ఉందని అనుకుంటున్నప్పటికీ ఈ వర్షం రెండు మూడు రోజులకు కూడా తగ్గకుంటే మొక్కజొన్న మొక్కపైనే మొలుకెత్తే అవకాశం ఉందంటున్నారు రైతులు ప్రస్తుతం ఉన్న ఈ వర్షాలు మరికొన్ని రోజులు ఇలాగే ఉంటే మొక్కజొన్న చేతికందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రోడ్డుపై మొక్కజొన్నలు ఆరబోయడం మూలంగా వచ్చి పోయే వాహనదారులకు బాగా ఇబ్బంది అవుతున్నప్పటికీ రైతు పై ఉన్న అనురాగం కారణంగా ఏమీ అనలేని స్థితిలో ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వాలు రైతులకు శాశ్వత అవసరాలు తీర్చాల్సింది పోయి యూరియా లాంటి సమస్యలతో ఇబ్బందులు పెడుతున్నారని చెప్పవచ్చు రైతు పొలాల్లోనే కళ్ళం చేసి ఉంటే రోడ్డుపై దాన్యాన్ని ఆరబోయాల్సిన అవసరం ఉండేది కాదు ఈజీఎస్ ద్వారా అక్కడక్కడ చిన్నచిన్న కల్లాలు చేసినప్పటికీ వాటి ద్వారా ప్రయోజనం లేకపోవడంతో తారు రోడ్డు దిక్కు అయిందని చెప్పవచ్చు.

## 930 పి రోడ్డుకు మోక్షం ఎప్పుడో..?

- చినుకు పడితే చాలు వాహనదారులకు తప్పని తిప్పలు



**టేకులపల్లి,అక్టోబర్23,ప్రజాజ్యోతి:** కొత్తగూడెం నుంచి ఇల్లందు నేషనల్ హైవే 9:30పి రోడ్డుకు మోక్షం ఎప్పుడు అని ప్రజలు, ప్రయాణికులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. తాత్కాలిక పనులు చేపడుతున్న వర్షాల వల్ల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ప్రయాణికులు,ఆరోపిస్తున్నారు. రోడ్డు గుంటల మయంగా మారి రోడ్డు ప్రమాదాలలో ఎంతోమంది మృత్యువాత పడుతున్నారని ప్రజలు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రజలు 930పి రహదారి ప్రయాణాలు ఇబ్బందులను అధికారులకు,ప్రజా ప్రతినిధులకు ఎందుకు అర్థం కావట్లేదని వారు ప్రశ్నిస్తున్నారు.వర్షం పడితే ఏవిధంగా ఉంటుందో టేకులపల్లి బోడు రోడు సెంటర్లో కళ్ళ కట్టినట్టుగా కనిపిస్తున్న వాటికి శాశ్వత పరిష్కారంచూపకుండా కాలయాపన చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని వారు ఆరో పించారు.ఒకపక్క నేషనల్ హైవే వచ్చిందని ఆనందాలతో ప్రజలు ఉంటే,ఎన్నటికీ దాని పనులు ప్రారంభం గాక మరొక పక అస హనంతో ప్రజలు అధికారులను, ప్రజా ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.శాశ్వత పరిష్కారానికై స్థానిక ఎమ్మెల్యే,ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ చూపించి నేషనల్ హైవే రోడ్డును పనులను ప్రారంభించి త్వరగా పనులు పూర్తి చేయాలని ప్రజలు ప్రయాణికులు వేడుకుంటున్నారు.

# డ్రగ్స్ పై యుద్ధం

- చైతన్యం కార్యక్రమానికి విశేష స్పందన
- సుజాతనగర్ సెంటర్లో చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎస్పి రెహమాన్

**కొత్తగూడెం, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** సుజాతనగర్ సెంటర్లో "చైతన్యం, డ్రగ్స్ పై యుద్ధం" అనే కార్యక్రమంలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అబ్దుల్ కలాం కాలేజ్, ధన్వంతర కాలేజ్ , శ్రీ కాలేజ్ మరియు సుజాతనగర్ హైస్కూల్ సంబంధించిన విద్యార్థిని, విద్యార్థులు, సుజాతనగర్ మండలం రాజకీయ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ఈనెల 15వ తారీకు నుండి వచ్చే నెల 15వ తారీకు వరకు ప్రతిరోజు చైతన్యం ప్రోగ్రాంలో భాగంగా జనాలకు డ్రగ్స్ గురించి అవగాహన కలిగించడానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. డ్రగ్స్ అమ్మకం, రవాణా, కలిగి ఉండడం, సేవించడం, కొనడం చట్టరీత్యా నేరం. వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిఐ రమాదేవి పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, సుజాతనగర్ ఎస్సై పాల్గొన్నారు.





## కార్మికుల సమస్యలు , సంక్షేమం పై యాజమాన్యం దృష్టి సారించాలి

- రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో HMS లో భారీ చేరికలు

**కొత్తగూడెం సింగరేణి, ప్రజా జ్యోతి, అక్టోబర్ 23 :** సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, యాజమాన్యం కార్మికుల సంక్షేమం పై దృష్టి సారించాలనీ హెచ్ ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. గురువారం కొత్తగూడెం ఏరియా కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలువురు నాయకులు యూనియన్లో చేరగా వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో బాగంగా కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ గా అశోక్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గా రవి , పీవీకె 5 అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గా నవీన్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో HMS యూనియన్ కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ యాకుబ్ అధ్యక్షత వహించగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ వై. ఆంజనేయులు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, బ్రాంచ్ సెక్రటరీ ఎండీ అసిఫ్ , RCHP పిట్ సెక్రటరీ సొసైటీ డైరెక్టర్ పూర్ణచందర్ గారు, తెలంగాణ జాగృతి జిల్లా ప్రెసిడెంట్ వీరన్న లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన మీటింగ్ లో రియాజ్ అహ్మద్ గారు మాట్లాడుతూ కార్మిక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహణ కోసం క్షేత్ర స్థాయిలో ప్రతి కార్యకర్త పని చేయాలి అని పిలుపునిచ్చారు. కార్యాచరణ లో భాగంగా సింగరేణి ఆసుపత్రిలలో అన్ని విభాగాల్లో డాక్టర్లు, వైద్య పరికరాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.మెడికల్ బోర్డ్ వెంటనే నిర్వహించాలని, మారుపేర్ల మార్పు ప్రక్రియను పూర్తి చేయాలనీ,రెండు సంవత్సరాల సర్వీసు ఉన్నవారికి పాత పద్దతి ప్రకారం వారసత్వ ఉద్యోగ భద్రత కల్పించాలనీ, మెడికల్ ఇన్వాలీడ్ అయిన కార్మికులకు సుటబుల్ జాబ్ , భద్రత కల్పించాలని, కార్మికులకు 250 గజాల భూమి వెంటనే ఇవ్వాలనీ, వడ్డీలేని రుణం అమౌంట్ ని పెంచాలి, కొత్త క్వార్టర్స్ నిర్మాణం చేపట్టాలి. సింగరేణి లో రావాల్సిన బకాయిలు పైన వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని, కార్మికుల క్వార్టర్స్ లో భద్రత పెంచాలి, లేకుంటే కల్పించాలి. సేఫ్టీ ట్రైపాడ్ సమావేశాలకు అన్ని జాతీయ సంఘాలకు పాల్గొనే అవకాశం కల్పించాలనీ, పెండింగ్ లో ఉన్న క్లర్క్ పరీక్షలు వెంటనే నిర్వహించి ఉత్తీర్ణత ప్రకారం మాత్రమే పదోన్నతి ఇవ్వాలనీ, కార్మికుల పైన ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నం చేస్తే సహించేది లేదు అని అటువంటి ప్రయత్నాలు చేస్తే అధికారులకు కూడా వేటు వేయాలనీ డిమాండ్ చేశారు. అని తెలిపారు కార్పొరేట్ లో అన్ని డిపార్ట్మెంట్ లలో సరిపడా పెర్మినెంట్ కార్మికులని తీసుకొని పని ఒత్తిడి తగ్గించాలని, పనుల్లో జాప్యం లేకుండ చూడాలనీ ఈ సమస్యల పై యాజమాన్యం దృష్టిసారించి 15 రోజుల్లో పరిష్కరించకపోతే హైదరాబాద్ లో సి అండ్ ఎండీ ఆఫీస్ ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

## వ్యక్తి దారుణ హత్య



**కొత్తగూడెం అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** మంత్రాలు చేస్తున్నాడు అనే నెపంతో వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన గురువారం చుంచు పల్లి మండలం పెనగడప పంచాయతీ పరిధిలోని మర్రిగూడెంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గుడానికి చెందిన పద్దం. నందయ్య(65) గుడానికి పెద్దగా వ్యవహరిస్తూ ఉంటాడని. పూజలు నిర్వహిస్తూ ఉండడంతో చేతబడి చేస్తున్నాడని నెపంతో హత్య చేసి ఉంటారని, గ్రామస్తులు అంటున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది, టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మాదకద్రవ్యాల జోలికి పోవద్దు: సిఐ శ్రీలక్ష్మి

- కస్తూర్బాపాఠశాల విద్యార్థులకు అవగాహన




**జూలూరుపాడు అక్టోబర్ 23ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో గురువారం సిఐ శ్రీలక్ష్మి విద్యార్థినులకు అవగాహన కల్పించారు మాదక ద్రవ్యలు నియంత్రించడంలో యువత కీలకపాత్ర వహించాలని అంతేకానీ మాదక ద్రవ్యాలకు బానిస మార్గాన్ని ఎంచుకోవద్దని అన్నారు భారతదేశమంటేనే యువశక్తి అని యువశక్తి ఆరోగ్యంగా ఉండాలంటే మాదకద్రవ్యాలు లాంటి వాటి జోలికి పోవద్దని అన్నారు మంచిగా చదువుకొని చదువుపై దృష్టి పెట్టి ఉత్తమ పౌరులుగా తయారై సమాజానికి మంచి సందేశాన్ని ఇవ్వాలని భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా మార్చుకోవాలని అన్నారు.

## పాడైపోయిన రోడ్డును పట్టించుకోండి

- వినూత్న రీతిలో పోతురాజు రవి నిరసన




**కొత్తగూడెం, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):** ధ్వంసమైన రోడ్ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ పోతురాజు రవి వినూత్న రీతిలో డిజిటల్ క్యాంపెయిన్ చేపట్టారు. పోస్ట్ ఆఫీస్ నుండి ఇల్లందు వెళ్లే రోడ్డు పాడైపోయిన ప్రభుత్వం పట్టించుకోవట్లేదని రోడ్డు మీద ఉన్న నీటి గుంత వద్ద వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ రహదారిలో భారీ గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం మరమ్మతులు చేపట్టకపోవడం దారుణమని, జిల్లా కోర్టుకు వెళ్లే న్యాయవాదులు – కక్షిదారులు, ఆర్టిఏ – సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పనుల కోసం వెళ్లే ప్రజలు, విద్యార్థులు, సహా సామాన్య ప్రజలు చిన్న వర్షం కురిసిన అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇలాంటి నిరసన కార్యక్రమాలను చూసి ప్రభుత్వనికి కనువిప్పు కలగాలన్నారు. రహదారుల మరమ్మతులకు మీన మేషాలు లెక్కించకుండా తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జక్కం సందీప్, షారుఖ్, అలీబేగ్, అఖిల్, సాయి, విహార్ తదితరులు పాల్గొన్నారు.

## డైలీవైజ్ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి

- బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు




**చర్ల, అక్టోబర్ 23(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో గురువారం బిఆర్ యస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు గిరిజన హాస్టల్ పాఠశాలు సందర్శించిన సందర్భంలో కార్మికుల తమ బాధలను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్లో పని పనిచేస్తున్న డైలీవైజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ కి రావలసిన జీత బకాయిలు తగ్గించిన జీతాలు ఇచ్చి టైమ్ స్కేల్ ఇవ్వాలని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజనం వర్కర్స్ జీతాలు బిల్స్ వెంటనే చెల్లించాలని బిఆర్ యస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు డిమాండ్ చేశారు.గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీవైజ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ తగ్గించిన జీతాలు పెంచాలని టైం స్కేల్ ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ పన్నెండవ తేదీ నుండి ఈరోజు వరకు నలభై రెండు రోజుల నుండి సమ్మె చేస్తున్న వారి సమస్యలను పరిష్కరించకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహిస్తుంది అని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజనం వర్కర్లకు నాలుగు నెలల నుండి జీతాలు కానీ బిల్లులు కానీ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు నెలల నుండి విద్యార్థులకు గుడ్లు పెడుతున్న బిల్లులు రాలేదని ఐదు నెలలుగా ఉదయం విద్యార్థులకు టిఫిన్ పెట్టడంజరిగింది అని రెండు సంవత్సరాలు అయిన వాటి బిల్లులు కూడా రాలేదని కిరాణాదుకాణం యాజమాన్యం మాకు అప్పులు ఇవ్వడం లేదు అప్పుచేసి సామాన్లు తెస్తున్నారని ప్రతీ రోజు విద్యార్థుల కోసం తల్లి దండ్రుల కంటే ఎక్కువ ప్రేమతో సమయానికి భోజనం పెడుతున్నారు అని హాస్టల్ వర్కర్స్ మరుగుదొడ్లు శుభ్రం చేయడం హాస్టల్ ను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం విద్యార్థుల క్షేమం కోసం పని చేస్తున్న ఈ చిన్న కార్మికులకు సమస్యలు ప్రభుత్వం వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## నూతన మద్యం షాపులకు 3922 దరఖాస్తులు

- ఈనెల 27న లాటరీ పద్ధతిలో షాపుల కేటాయింపు
- ఒక దరఖాస్తు 3 లక్షల రుసుము
- గతం కంటే తగ్గిన దరఖాస్తులు





**కొత్తగూడెం అక్టోబర్ 23 ( ప్రజాజ్యోతి ):** జిల్లాలోని 88 మద్యం షాపులకు 2025 – 2027 కు గాను సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 23 వరకు ఎక్సైజ్ శాఖ దరఖాస్తు స్వీకరించింది. జిల్లా నుంచి 3922 దరఖాస్తులు రాగా ఒక దరఖాస్తు మూడు లక్షలు రుసుము ద్వారా ప్రభుత్వ ఖజానానికి 117 కోట్ల 66 లక్షల రూపాయలు చేరాయి. గత ఏడాది రెండు లక్షల రూపాయలు దరఖాస్తు రుసుము కేటాయించగా 5057 దరఖాస్తులు వచ్చాయి.ఈనెల 27న కొత్తగూడెం క్లబ్ నందు ఉదయం 11 గంటలకు లాటరీ పద్ధతిలో నూతన షాపులను కేటాయించనున్నట్లుగా జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఎస్. జానయ్య తెలిపారు.

## కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లో మద్యం బాటిళ్లు, వాహనాలు స్వాధీనం




**అశ్వాపురం, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని చవిటిగూడెం గ్రామంలో గురువారం తెల్లవారుజామున మణుగూరు సబ్ డివిజన్ పోలీసులు ఐదు టీములుగా ఏర్పడి విస్తృత కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో మొత్తం 9 ఆటోలు, 48 టూ వీలర్లు, 7 బీర్ బాటిల్లు, 13 క్వార్టర్ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి తెలిపారు. ఈ ఆపరేషన్లో బయ్యారం సీఐ వెంకటేష్, ఎస్ఐ సురేష్, మణుగూరు ఎస్ఐ నరేష్, అశ్వాపురం ఎస్ఐ రాజేష్, అలాగే సుమారు 40 మంది స్పెషల్ స్క్వాడ్, TSSP పోలీసులు, సివిల్ పోలీసులు పాల్గొన్నారు. అనంతరం అశ్వాపురం పాత బస్టాండ్ వద్ద "డ్రగ్స్పై యుద్ధం – చైతన్య సదస్సు" కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగం పెరుగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వ్యసనానికి గురవుతున్న యువతను ఆదుకునే క్రమంలో పోలీసులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి పనిచేయాలని, యువత మార్గదర్శనం సమాజం సురక్షితం అని సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి, ఏడుళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, అశ్వాపురం, మణుగూరు, ఏడుళ్ల బయ్యారం ఎస్ఐలు రాజేష్, నాగేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎఫ్ఓ అధికారిక నివాసంలోకి పాము

- పట్టి బంధించిన ప్రాణధార ట్రస్ట్ అధ్యక్షుడు సంతోష్



**కొత్తగూడెం, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):** జిల్లా అటవీ శాఖ వనవిహార్ లోని డీఎఫ్ఓ అధికారిక నివాసంలో సుమారు 8అడుగుల పాము రావడంతో, ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగూడెం కార్పొరేషన్ స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్కు తెలపడంతో వెంటనే సభ్యుడు నారదాసు శ్రీకాంత్ (చోటు)తో వెళ్లి సాహసోపేతంగా పట్టి బంధించి దాని పై అవగాహన కల్పించారు. మానవ, పర్యావరణ రక్షణ కోసం సాహసం, త్యాగం తప్పవు అని, పాము పట్టే ప్రతి సారి ఎంతో సమయస్ఫూర్తి, ధైర్యం, అనుభవం, అవసరం అని 16 ఏళ్లుగా మానవ,పర్యావరణ రక్షణ కోసం రాత్రి పగలు ఎండ వాన అని తేడా లేకుండా స్నేక్ రెస్క్యూ కోసం కృషి చేస్తున్న సంతోష్ ను ట్రస్ట్ సభ్యులను డీఎఫ్ఓ కిష్ట గౌడ్ అభినందించారు.

## ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు పంపిణీ



**పాల్వంచ (రూరల్),అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు అవసరమైన పనిముట్లను పంపిణీ చేశారు.పాల్వంచ మండల పరిధిలోని దంతలబోర,జగన్నాధపురం,కేశవాపురం గ్రామపంచాయతీల్లో జరిగిన కార్యక్రమంలో గడ్డపారలు,పారలు,తట్టలు తదితర సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న కూనవేని సాంబశివరావు కూలీలకు పనిముట్లను అందజేసి మాట్లాడుతూ,ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రజల జీవనోపాధికి బలమైన ఆధారమని,కూలీలు తమ పనిని గౌరవంగా కొనసాగించాలన్నారు. గ్రామీణ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కరరెడ్డి,శ్రీనివాసరావు టెక్నికల్ అసిస్టెంట్,ఏపీఓపోరండ్ల రంగా పాల్గొన్నారు.అధికారులు మాట్లాడుతూ,కూలీలకు సౌకర్యవంతమైన పనిపరిసరాలు కల్పించడమే తమ లక్ష్యమని, పథకం కింద పారదర్శకంగా పనులు కొనసాగుతాయని తెలిపారు.స్థానిక ప్రజలు,ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో హాజరై ఆనందం వ్యక్తం చేశారు.

## కార్తీక మాసం వచ్చే... ఉసిరి చెట్టు కింద వనభోజనాలకు వేళాయె

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 23, ప్రజా జ్యోతి** కార్తీక్ మాసం వచ్చిందంటే మహిళలకు ఒక పెద్ద పండుగ గా భావించి శివునికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు శైవ క్షేత్రాల వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రమిదలు పెట్టి ఒత్తులు వెలిగించి భక్తిశ్రద్ధలతో అఖండ దీపారాధనలు చేస్తూ భక్తి పారవశ్యాన్ని చాటుకుంటారు, అదే విధంగా వన భోజనాలు ఎందుకు ఏర్పాటు చేస్తారో అనే విషయంపై మీకోసం ముఖ్యంగా కార్తీకమాసం వచ్చిందంటే చాలు వనభోజనాల కోసం ఉసిరిచెట్టు ఎక్కడవుందా అని జనులు అన్వేషిస్తుంటారు.

**ఉసిరి చెట్టు క్రింద దీపారాధన చేసి... వనభోజనాలు ఎందుకు చేస్తారో**

**తెలుసా........!!**

ఈ మాసంలో ఎంతో పవిత్రమైనదిగా పూజించే ఉసిరి చెట్టు కింద ఒక్క పూటైన భోజనం చేయాలన్నది హైందవ సంప్రదాయం. అందుబాటులో చెట్టు లేకపోతే దాని కొమ్మయినా వెంట తీసుకువెళ్ళి మరీ భోజనం చేస్తుంటారు. ఎందుకంటే కార్తీకమాసంలో శ్రీ మహావిష్ణువు, లక్ష్మీ దేవి ఇద్దరూ కొలువై ఉంటారన్నది విష్ణు పురాణ కథనం. ఉసిరిని భూమాతగాను కొలుస్తారు. దేవదానవ సంగ్రామంలో కొన్ని అమృత బిందువులు పొరపాటున భూమ్మీద పడటంతో పుట్టిందే ఉసిరి అన్నది ఓ కథనం. ఏది సకల మానవాళిని రక్షిస్తుందనీ విశ్వసిస్తారు. వృద్ధాప్యాన్ని దరిచేరనివ్వని ఔషధ మొక్కలలో ఉసిరికి ఉసిరే సాటి అని చెపుతుంది చరకసంహిత. అందుకే ప్రతి వ్యక్తీ తన జీవితకాలంలో ఐదు ఉసిరి చెట్లు నాటాలని చెబుతుంటారు. సూత మహర్షి మునులందరితో కూడి నైమిశారణ్యంలో కార్తీక పౌర్ణమి నాడు ఉసిరి చెట్టు క్రింద వనభోజనాలను చేసినట్టు కార్తీక పురాణంలో వర్ణించబడినది. ఉసిరి చెట్టు అనేక ఔషధ గుణాలను కలిగిన వృక్షం మరియు దామోదరునికి (శ్రీహరికి) అత్యంత ప్రీతిపాత్రమైన వృక్షం. అందుకే వనభోజనాలకు ఉసిరి చెట్టు నీడ శ్రేష్ఠం. వనభోజనాల ప్రారంభానికి ముందు, ఉసిరి చెట్టు మొదట్లో విష్ణుమూర్తి పటాన్ని లేదా విగ్రహాన్ని ఉంచి, పూజించి ఆ తరువాత ఆనందంగా పెద్దలు, పిల్లలు, బంధువులు, మిత్రులతో కలిసి వనభోజనాలను చేస్తారు. శ్రీకృష్ణ భగవానుడు తన సోదరుడు బలరాముడి తోను ,తోటి గోప బాలకులతో కలిసి ఉసిరి మొదలైన మహా వృక్షాల నీడన యమునా నదీ తీరాన, బృందావనంలో అత్యంత ఆనందంగా వనభోజనాలను చేసాడని భాగవతంలో వర్ణించబడింది, ఉసిరిచెట్టు క్రింద శ్రీమహావిష్ణువును ఉసిరికాయలతో దీపారాధన చేసేవారిని చూడటానికి యమునికి కూడా శక్తి చాలదట

